




# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు 11





### అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు

## అందించడంలో శాఖలు ముందుండాలి

▶▶ జిల్లాలో శాఖలవారిగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.....

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జిల్లాను ముందంజంలో ఉంచాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన నిర్వహించిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల అమలు,పురోగతిపై రాష్ట్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ... మిగతా 2లో



## రూ.1.56 కోట్లతో సీసీ రోడ్ల పనులు

### యూసుఫ్ గూడ డివిజన్‌లో పనులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ భూమిపూజ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. గురు వారం యూసుఫ్ గూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో రూ.156.1 లక్షలవ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీ.సీ రోడ్ల పనులకు ఆయన భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. అభివృద్ధి చెందిన కాలనీలే లక్ష్యం: ఇంజనీర్ కాలనీ, జయప్రకాశ్ నగర్, మారుతీ నగర్, సుశీల హాస్పిటల్ పరిధిలోని ఎంజీఎం స్కూల్ ప్రాంతాల్లో ఈ రహదారుల నిర్మాణం జరగనుంది. మిగతా 2లో

## ఫతేనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన

### జలమండలి అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం ఫతేనగర్ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని భరత్‌నగర్ కాలనీలో ప్రధాని రహదారిపై నెలకొన్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మిగతా 2లో



## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ. 4 కోట్ల 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, పార్క్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి , రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, గుల్‌మోహార్ సిగ్నల్, మసీదు బండ, రోలింగ్ మెడోస్, స్ప్రింగ్ వ్యాలీ కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రజలకు మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపడతాయి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గద ర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు.ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం తమ లక్ష్యమని, అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్య కర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసి యేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్




ఉప్పల్, జనవరి 22(సూర్య మేజర్ న్యూస్):నాచారంలో రూ.11.55 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

అనంతరం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటికలో రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. మిగతా 2లో

## అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో శాఖలు ముందుండాలి




**మొదటిపేజీ తరువాయి...** హైదరాబాద్ జిల్లా పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు నిబద్ధతతో ప్రత్యేకంగా కృషిచేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ నగర స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక విధానంతో ప్రణాళిలు రూపొందించి, అమలు చేయాల్సిన అవసరం ఉందని,జిల్లాలో జనాభా వృద్ధి, ఉపాధికోసం వలసలు,సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థను పరిగణలోకి తీసుకుని విద్య,ఆరోగ్యం, గృహాలు,రవాణా,భద్రత,ప్రజా సేవలను అధికారులు సమన్వయంతో కల్సి అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలు,ఫించన్లు,వృద్ధులు,దివ్యాంగులకు సంబంధించిన సంక్షేమం,2బిహెచ్‌కె గృహాలు,రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ, విద్యా రంగం,రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు,మధ్యాహ్న భోజన పథకం,అంగన్‌వాడి కేంద్రాలు,షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మివంటి పథకాల అమలును మంత్రి సమీక్షించారు. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ కవరేజి,లబ్దిదారుల పరిధి,ఆసుపత్రుల నెట్‌వర్క్,బస్తీ దవాఖానాలు,ప్రజారోగ్య సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై సంబంధిత వైద్యాధికారులు వివరించారు. రవాణా,పట్టణ విస్తరణ అంశాలపై విస్తృతంగా సమీక్షా నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ,రోడ్ సేఫ్టీ చర్యలు,నగరంలోని అన్ని ప్రాంతాలకు ఆర్టీసి ప్రజా రవాణాను మరింత బలోపేతం చేయడం, కొత్త బస్ మార్గాల ప్రారంభంద్వారా కలెక్టివిటీ మెరుగుపరచడం,మహిళలకు ఉచిత బస్ ప్రయాణంకల్పించే మహాలక్ష్మి పథకం అమలు వంటి అంశాలను మంత్రి పరిశీలించారు. ఏలక్ట్రిక్ వాహనాల ప్రొత్సాహం, ప్రజా ప్రదేశాల్లో ఈ.వీ ఛార్జింగ్ మౌళికక వసతుల ఏర్పాటు విషయాలపై అమలు తీరును మంత్రి సమీక్షించారు. ఉపాధి,ఆర్థిక రంగాలపరంగా చేనేత,వస్త్ర పరిశ్రమలుఉపాధి,నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, స్లమ్ స్థాయి సమాఖ్యలపై సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వటంలో క్రీడాకారులకు ప్రత్యేక తర్ఫీదు అందించడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పర్యావరణ,కాలుష్య నియంత్రణ,గాలి నాణ్యత,భూగర్భ జల మట్టాలు, ఉద్యానవ నం,పశు పోషణ, పశుసంవర్థక సేవలు,మత్స్య,పాడి అభివృద్ధి అంశాలపై కూడా సమీక్షించారు. ఉచిత విద్యుత్ 200 యూనిట్ల సరఫరా,ప్రభుత్వ భూముల సంరక్షణ,మీ-సేవా కేంద్రాలద్వారా సులభమైన పాలన,సేవల అందుబాటు,అగ్నిమాపక శాఖల సర్వీసు,బాల కార్మికులు, బిక్షాటన,న్యాయ కేసుల పరిష్కారం,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం అంశాలపైకూడా ప్రత్యేకంగా సమీక్షించబడ్డాయి. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జి. జితేందర్‌రెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి, సి.పి.ఓ. డా. సురేందర్, జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,అక్కేశ్వర్‌రావు, ఇలియాస్ అహ్మద్, ప్రవీణ్‌కుమార్,కోటాజీ, డిఎంహెచ్ఓ డా. వెంకటి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణితోపాటు జిల్లాకు చెందిన పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ సందర్శించిన చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

**పోలీసుల విధుల పై విద్యార్థులకు సీఐ అవగాహన**




కొండాపూర్,మేజర్ న్యూస్ : విద్యార్థులు ఏదైనా ఆపద సమయంలో ఉన్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గచ్చిబౌలి సీఐ కె.బాలరాజు తెలిపారు. గురువారం చిరెక్ స్కూల్ విద్యార్థులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీఐ పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. ప్రజలకు పోలీసులు సేవలందించాలంటే ఫ్రెండ్లీ పోలిసింగ్ పై ప్రతీ ఒక్కరికీ తెలియాలన్నారు.అలాగే లాక్-అప్ యొక్క ఉపయోగం నేరస్తులు, దొంగల కోసం మాత్రమేనని స్పష్టం చేస్తూ, పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భవిష్యత్తులో పోలీస్ శాఖలో చేరతామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో టోల్-ఫ్రీ ఎమర్జెన్సీ నంబర్ 100కు కాల్ చేయాలని ఇన్‌స్పెక్టర్ బాలరాజు విద్యార్థులకు సూచించారు..

## బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ - 1లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ - 1 కాలనీలో 53 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు గురువారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటు పని చేస్తున్నానని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు అధికారులు, సిబ్బందితో పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఇఇ నాగేందర్‌గౌడ్, డిఇ కనకయ్య, ఎఇ మల్లికార్జునగౌడ్, కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య, కాలనీ ఉపాధ్యక్షులు రాములు, ధన్‌రాజ్ ప్రధాన కార్యదర్శి, రవికిరణ్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, బిజెపి నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన

**కార్పోరేటర్ రాగులకు కాలనీ వాసుల కృతజ్ఞతలు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో అత్యంత కీలకమైన డ్రైనేజీ పైప్ లైన్ పనులకు కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కాలనీ వాసులతో కలిసి భూమి పూజ చేశారు. ప్రశాంత్‌నగర్ కాలనీ వాసులు గత 15 సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ఏ ప్రజా ప్రతినిధి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు ముందుకు రాలేదని, సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించానని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పోరేటర్ కు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్స్ నేలపాటి రామారావు, అశోక్‌గౌడ్, దేవాలయం డైరెక్టర్ కవిత, క్రిష్టియన్ కాలనీ అధ్యక్షుడు హరీందర్‌రెడ్డి, ప్రశాంత్‌నగర్ కాలనీ అధ్యక్షుడు బాలాజీనాద్, కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, కాలనీ వాసులు వీరస్వామి, రంగయ్యచౌదరి, ఎవిఎన్ బాబు, ఉపేందర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, పద్మారెడ్డి, మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో పాల్గొనాలి

**డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: యువత క్రీడల్లో పాల్గొన్నప్పుడే మెదడు మేధస్సు అవుతుందని అంతేకాకుండా శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతూ జ్ఞాపక శక్తికి దోహదపడుతుందని బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలో భారత్ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు బౌద్ధనగర్ డివిజన్ నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లడం జరిగింది. ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల రవి ప్రసాద్ గౌడ్., మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, నేతాజీ స్కూల్ వ్యవస్థాపకులు నిరంజన్ రెడ్డి, వెంకటచైతన్య, నాగరాజు, జయంత్, కృష్ణ మాదిగ, రోహిత్, సాయి ప్రసాద్, రూప్‌సాయి, ప్రమోద్, నరేష్, అనిల్, మహేష్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే,కార్పొరేటర్



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు, బుడగ జంగాల అసోసియేషన్ సభ్యులు, బారాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఫతేనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన

**మొదటిపేజీ తరువాయి...** వాటర్ వర్క్స్ అధికారులు రోడ్డు తవ్వి తిరిగి సరిగా వేయకపోవడంతో రహదారి ఎగుడు దిగుడుగా మారి, స్కూలు పిల్లలు, స్థానిక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు వాపోయారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో పాటు సంబంధిత అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. రోడ్డు తవ్వి అస్తవ్యస్తంగా మట్టిని వదిలేయడం వల్ల ప్రజలు నిత్యం ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డు పనులను జీహెచ్‌ఎంసీకి అప్పగించినప్పటికీ సకాలంలో పూర్తి చేయకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. వెంటనే ఈఈ గోవర్ధన్‌కు రోడ్డు అభివృద్ధికి సంబంధించి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే కాలనీలో పారిశుధ్యం, దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా, సంబంధిత అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరించాలని, పది రోజులలోగా పూర్తి నివేదిక అందజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, ఈఈ గోవర్ధన్, ఏఈ రంజిత్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీను, బిక్షపతి, విజయ్ కుమార్, ఉమావతి గౌడ్, జ్యోతి గౌడ్, కుమారి, జనరల్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.56 కోట్లతో సీసీ రోడ్ల పనులు



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ సీ.సీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు దశాబ్దాలుగా ఉన్న ప్రయాణ ఇబ్బందులు తొలగి, దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కాలనీల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.నాణ్యతలో రాజీ లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. నిర్ణీత కాలవ్యవధిలో ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తాం అని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

### నేడు శ్రీ పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం కళా ప్రాంగణంలో స్వర మంజరి నారీ నాద గాత్ర నీరాజనం ( భక్తి సంగీత కచేరి )

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవేదభూమి వ్యవస్థాపకులు స్వర్గీయ డా. కొండేపూడి శ్రీనివాసరావు ప్రేరణతో ఉత్తరాయణ పుణ్యకాలంలో శ్రీ పంచమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళా వేదికపై స్వర మంజరి నారీ నాద గాత్ర నీరాజనం ( భక్తి సంగీత కచేరి ) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సీనియర్ న్యాయవాది వి. సూర్యప్రకాష్‌లు తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కె. లక్ష్మయ్య, సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, యం.ఎస్.కె ప్రభులు, విశిష్ట అతిథిగా తాతా హనుమంతరావులు హాజరయ్యే భక్తి సంగీత కచేరి కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

## లయన్ డాక్టర్ నిర్మల గూడపాటి కి అవార్డు ప్రధానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : లయన్ డాక్టర్ నిర్మల గూడపాటికి ఈ ఏడాది స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు – 2026 ను తెలంగాణ శాసన సభ తొలి సభాపతి , తెలంగాణ శాసనమండలి సభ్యులు సిహెచ్ మధుసూదనాచారి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు బొగ్గరపు దయానంద్ గుప్తా, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, సహకార సంస్థ అధ్యక్షులు బత్తుల హేమంత్ తదితరులు పాల్గొని శాలువా, పూలమాల, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. బుధవారం సహకార స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆబిడ్స్ బొగ్గులు కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్న సామాజిక నాయకురాలుగా కొనియాడారు. షిప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ , అర్ధ అనాథ బాలికల కోసం ఒక అనాథాశ్రమం నిర్వహించబడుతు, ప్రస్తుతం 156 మంది బాలికలకు గౌరవ ప్రథమైన భవిష్యత్తును పొందేలా ఈ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.

# ఓల్డ్ సఫిల్ గూడలో గోవు చోరీ




- -గోవధ కోసమే అపహరణ: కిరణ్ కుమార్
- -మల్కాజిగిరి పోలీసుల సహాయంతో క్షేమంగా ఇంటికి చేరిన గోవు
- -గోవుల చోరీ, అక్రమ రవాణా, వధను అడ్డుకోవాలి : కిరణ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని మౌలాలిలో ఇటీవల కొలంలో ఆవులు, ఎద్దుల వధ, దొంగతనం, అక్రమ రవాణా పెరిగిందని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓల్డ్ సఫిల్ గూడ కు చెందిన గో ప్రేమికుడు, బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజిగిరి కన్వీనర్ పందికొండ కిరణ్ కుమార్ కోరారు. ఈ విషయమై ఆయన గురువారం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, గో ప్రేమికుడైన తను గత కొన్ని సంవత్సరాలుగా తప ఇంట్లో కొన్ని ఆవులను, ఎద్దులు పెంచుకుంటున్నా నని చెప్పారు. అవి ప్రతిరోజూ వాటి ఆహారం కోసం బయటకు వెళ్లి తిరిగి తన ఇంటికి వస్తాయని, అయితే, నిన్న సాయంత్రం (అంటే 21 జనవరి 2026) నా ఎద్దులలో ఒకటి ఇంటికి తిరిగి రాలేదని, దాని కోసం తన నివాస సమీప ప్రాంతాల్లో వెతకడం ప్రారంభించగా, షఫీ నగర్ మసీదు వద్ద కాంపౌండ్ వాల్ లోపల బంధించి ఉంచారని సమాచారం అందిందని తెలిపారు. తాను వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా తన ఎద్దును ఓ తాడుతో కట్టేశారని, ఆ ఎద్దును చంపడానికి అలా కట్టేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తన



ఎద్దు చోరీ వ్యవహారంపై మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. నేను వెళ్ళక పోతే నేడో రేపో నా ఎద్దును కోసి చంపేవారని, మౌలాలిలో జనా వాసాల మధ్య ఇలాంటి ఘటనలు చేసుకుం టున్నాయని , పునరావృతం కాకుండా మల్కాజిగిరి పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కిరణ్ కుమార్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు.కాగా కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి పోలీసులు వెంటనే స్పందించారు. వారి సహాయంతో కిరణ్ , గోవు కట్టేసిన ప్రాంతానికి వెళ్ళి తన గోవును క్షేమంగా తన ఇంటికి తీసుకుని వెళ్ళారు.

## ఎగిరిన డ్రోన్, పెరిగిన ఆత్మవిశ్వాసం



హైదరాబాద్, మేజర్ న్యూస్: డ్రోన్ బూట్ క్యాంపు నాలుగో రోజు, గీతం విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీపై స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడం తో పాటు, వాటిని ఎగరవేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిపుణుల మార్గదర్శనంలో, ఏదు క్వాడ్ ఎక్స్ కాప్టర్లను విజయవంతంగా పరీక్షించారు. డ్రోన్ నిర్మాణం, పనితీరు పరీక్షల్లో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. జీపీఎస్ ఆధారిత హెక్సాకాప్టర్ ను ఎగరవేయడానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇది పరిశ్రమ స్థాయి డ్రోన్లలో ఉపయోగించే అధునాతన నావిగేషన్, విమాన స్థిరీకరణ, నియంత్రణ వ్యవస్థలను తెలుసుకునే వీలు కల్పించింది. దీనికి అదనంగా, ప్రాథమిక విమాన నియంత్రణలు, యుక్తి పద్ధతులను అర్థం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బుల్లి (నానో) డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. రోజంతా, విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీ, క్రమాంకనం, విమాన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న వైమానిక సాంకేతికతల పట్ల ఆసక్తి, సాంకేతిక ఉత్సుకత, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మొత్తం మీద, డ్రోన్ బూట్ క్యాంపు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే గాక, డ్రోన్ సాంకేతికతలో సైద్ధాంతిక జ్ఞానాన్ని, వాస్తవ-ప్రపంచ వినియోగం మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించింది.

### అమృత్‌నగర్ తండావాసుల 40 ఏళ్ల స్వప్నం సాకారం.. బండి రమేష్

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుతో ప్రభుత్వ శుభవార్త**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్ అమృత్‌నగర్ తండాలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల 40 ఏళ్ల కల నెరవేరబోతోంది. తండావాసులకు పట్టాలు మంజూరు చేయడంతో పాటు కైతలాపూర్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించనున్నట్లు ప్రభుత్వం బుధవారం శుభవార్త అందించింది. ఈ ప్రకటనతో తండాలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా గత నవంబర్‌లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ అమృత్‌నగర్ తండాను సందర్శించారు. ఈ సందర్భంగా తండావాసులు తాము గత 40 ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని, రోడ్లు, తాగునీరు వంటి వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయనకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.దీనిపై స్పందించిన బండి రమేష్ ఈ అంశాన్ని రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించడంతో, తండావాసులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం




కేటాయించనున్న ఇళ్లలో కొన్ని చిన్నపాటి మరమ్మతులు చేయాల్సి ఉందని, అవి పూర్తైన వెంటనే తండావాసులను అక్కడికి తరలించి అవసరమైన ధ్రువపత్రాలు అందజేస్తామని అధికారులు తెలిపారు. గతంలో తమ సమస్యను పలుమార్లు స్థానిక శాసనసభ్యుడు సహా గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన రాలేదని, అయితే కేవలం రెండు నెలల క్రితం తమ బస్తీని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ గారు ప్రభుత్వాన్ని ఒప్పించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుకు కారణమవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తండావాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్లరావు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సీనియర్ నాయకులు హమీద్, శివ చౌదరి, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్ముగూడ శ్మశానవాటిక అభివృద్ధి పనుల ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని అమ్ముగూడ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు గురువారం ప్రారం భమైనాయి. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరే టర్ కొత్తపల్లి మీనా ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమైనాయని బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి తెలిపా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్మశానవాటిక అధ్యక్షుడు పరమేష్, పరాస్ జైన్, పర్వతాలు , విష్ణు, రమణ, శ్మశానవాటిక కమిటీ సభ్యు లు, స్థానికులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని కాపాడుకోండి

**సీతారామరాజు జన్మదిన వేడుకలు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదరనగర్ డివిజన్‌లో బొల్లేపల్లి సీతారామరాజు జన్మదిన వేడుకలు భిన్నంగా, ప్రజలకు సందేశం ఇచ్చే విధంగా నిర్వహించారు. సాధారణ వేడుకలకు భిన్నంగా, "హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని కాపాడుకోండి" అనే నినాదంతో ప్రజల మధ్య, పార్టీ కార్యకర్తల సమక్షంలో హెల్మెట్ల పంపిణీ చేస్తూ తన జన్మదినాన్ని జరుపుకోవడం విశేషంగా నిలిచింది. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్న సందేశాన్ని జన్మదిన సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, బొల్లేపల్లి సీతారామరాజు జన్మదినాన్ని సామాజిక బాధ్యతతో జరుపుకోవడం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వ్యక్తిగత వేడుకలను ప్రజాహిత కార్యక్రమాలతో మిళితం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బొల్లేపల్లి సీతారామరాజుకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: డివిజన్ అధ్యక్షులు అరుణ్ కృష్ణంరాజు, వేణు యాదవ్, బాగా శీను, నాగరాజు, లక్ష్మీనారాయణ, వీర యాదవ్, సైదమ్మ, దుర్గారాజేశ్వరి, సుధాకర్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE 1st ADDL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI**

O.S. NO. 986 OF 2025

Between:

Smt . Yesoda and another.
...Plaintiffs

AND

The Thasildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District and another.
...Defendants

Whereas the plaintiffs herein have filed the above mentioned suit against the defendants, to declare the plaintiffs as legal heirs of Late Tejomurthula Venkata Kanakaraju. The above mentioned suit i.e., O.S. No. 986 of 2025 is posted to 11-2-2026, for appearance of defendant No. 2. If anybody is having any objection against the same may appear either in person or through their counsel with their defence-counter if any at 10.30 A.M on the above said date before the above mentioned Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte.

(BY THE ORDER OF THE COURT)

**V. RAJENDRAN**
ADVOCATE
H.No.30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram. P.O., Secunderabad-56

# 33 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. అవినీతికి తావు లేకుండా అభివృద్ధి పనులలో నాణ్యతకు పెద్ద పీట వేస్తున్నాయని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని ఓంనగర్ బస్తీలో 33 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు ఏర్పాటు పనులను నవీన్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకు జూబ్లీహిల్స్ అయినా ఇక్కడ నివసిస్తున్న అధిక శాతం పేదమధ్య తరగతి ప్రజలకు ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు తలెత్తకుండా ప్రతీ బస్తీ, కాలనీలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్న ఉదాహరణలు మనం నిత్యం చూస్తున్నామన్నారు. అభివృద్ధి పనులలో తప్పకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత శాఖ అధికారులు, కంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, ఏఈ ముజమిల్, రాంబాబు, గౌరి శంకర్, సుందర్, కృష్ణ , మహేష్ , పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాఫీజ్ పెట్  రైల్వే అండర్‌పాస్ వద్ద ట్రాఫిక్ సమస్యలపై.... ట్రాఫిక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలిన





హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నుండి మసీదు బండ వైపు వెళ్లే రోడ్డు లో గల రైల్వే అండర్‌పాస్ వద్ద నిత్యం ఏర్పడుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్య పై  ఎమ్మెల్యే గాంధీ గురువారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ట్రాఫిక్ డీసీపీ  సాయి మనోహర్, అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ  హన్మంత రావు, ట్రాఫిక్ ఏసీపీ  చంద్రశేఖర్ రెడ్డి , ట్రాఫిక్ సీఐ  సురేష్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన. ఉదయం, సాయంత్రం వేళల్లో అండర్‌పాస్ వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేందుకు ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ  ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులభమైన ప్రయాణానికి మార్గం సుగమం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించడమే లక్ష్యం గా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి  ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ  ఆనంద్, ఏఈ  భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు  కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రారంభం!! : విక్రమ్ నారాయణరావు

**ఇంటర్ విద్యలో మరో కార్పొరేట్ సంస్థ ఆవిర్భావం!!**

**ఇంటర్మీడియట్ సిలబస్, సమాంతరంగా జేఈఈ, నీట్ శిక్షణ!!**

**సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం!**




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : విక్రమ్ నారాయణరావు( వ్యవస్థాపకులు ,సీఎండీ లూయిడ్ (గ్రూప్) దూరదృష్టి మార్గదర్శకత్వంలో ధనిక్ భారత్ విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి!!2026-27విద్యాసంవత్సరానికి గాను  ఇంటర్ విద్యలో మరో కార్పొరేట్ సంస్థ  ఆవిర్భవించింది. గురువారం 'ధనిక్ భారత్ విద్యా సంస్థలు' ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రెస్‌మీట్‌లో ప్రకటించారు. ప్రముఖ విద్యావేత్త 'బాలలత' తో పాటు  అనుభవజ్ఞులైన అకాడమిక్ మార్గదర్శకులు, నిబద్ధత కలిగిన డైరెక్టర్ల బోర్డు కలిసి కార్పొరేట్ దృష్టి, విద్యానాణ్యత కలిసిన బలమైన విద్యావ్యవస్థను రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యావేత్త సురేంద్ర(విక్రమం సురేంద్ర బాబు), కే.సాంబశివరావు(సీనియర్ విద్యా పరిపాలనా నిపుణుడు), కొండముడి రవీంద్రకుమార్(ఫిజిక్స్ అధ్యాపకుడు), ఏ.గిరిబాబు(అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్), ఏ.రాంబాబు(ఐఐటీ-జేఈఈ,ఫిజిక్స్, అకాడమిక్ లీడర్), పి.మస్తాన్‌రావు (గణితం), డా.సలీం(లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నిపుణుడు)..ఇలా ప్రతి ఒక్కరూ ఆయా రంగాల్లో విశేష ప్రతిభ , అనుభవం ఉన్న ఫ్యాకల్టీ తో ఈ సంస్థ ప్రారంభమైందని వివరించారు. ఇంటర్మీడియట్ విద్యపై ప్రత్యేక దృష్టితో పాటు ఇంటిగ్రేటెడ్ ఇంటర్మీడియట్ ప్రోగ్రామ్స్(ఐఐటీ-జేఈఈ, నీట్) పై శిక్షణ ఉంటుందని తెలిపారు. సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. పేరెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యమైన మార్పుకు శ్రీకారం చుట్టే ఉద్యమంలో భాగస్వాములు కావాలని నిర్వాహక బోర్డు ప్రకటించింది.

# వైదేహినగర్ నార్త్ కాలనీలో ఘనంగా ప్రారంభమైన గణేష్ జయంతి ఉత్సవం

**ఈనెల 25 వరకు ప్రతి రోజు ప్రత్యేక ప్రత్యేక పూజలు**

**25న గణేష్ నిమజ్జనం కార్యక్రమం : పోగుల రాంబాబు, కూరపాటి రవితేజ**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - మహాదేవ్ ఆర్ట్స్ సంస్థ అధినేత కూరపాటి రవితేజ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్క్‌లో  గణేష్ జయంతి ఉత్సవం ఘనంగా ప్రారంభమయింది. గురువారం నుండి ఈనెల 25వ తేదీ వరకు జయంతి ఉత్సవములు నిర్వహిస్తామని అందులో భాగంగా ప్రతి రోజు ఉదయం - సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి జనవరి 25వ తేదీన గణేష్ నిమజ్జనం జరుగుతుందని కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, మహదేవ్ ఆర్ట్స్ అదినేత కూరపాటి రవితేజలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మా వైదేహినగర్ నార్త్ కాలనీలో జరిపే ఈ గణేష్ జయంతి ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని గణపతి ని దర్శించి వారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## వార్డు కార్యాలయం భవనాన్ని త్వరగా నిర్మించాలి..

**అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయాలి : అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు ప్రాంతంలో నిర్మిస్తున్న జీహెచ్ఎంసి కొత్త వార్డు కార్యాలయం భవన సముదాయాన్ని త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీహెచ్ఎంసి అధికారులతో కలిసి వార్డు కార్యాలయం నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు. రూ.రెండు కోట్ల ఖర్చుతో చేపడుతున్న ఈ కార్యాలయం నిర్మాణం పనుల్లో జాప్యం తగదని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. కార్పొరేటర్ సామల హేమ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వర్ణలత, డీ.ఈ. మాధవి, అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య సేవలకు ప్రాముఖ్యత..

**బాధితులకు ఎల్.ఓ.సి. పత్రాలను అందించిన ఎమ్మెల్యే పద్మారావు**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. పార్సీగుట్ట కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, తుకారాం గేట్‌కు చెందిన అర్జున్ లు అనారోగ్యంతో సతమతమవుతూ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్‌ను ఆశ్రయించగా, వారికి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలను అందించేందుకు వీలుగా ఒక్కొక్కరికి రూ.రెండు లక్షల చొప్పున నిధులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి, వారికి గురువారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్.ఓ.సి. పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామల హేమ, రాసురి సునీత, సమన్వయకర్త రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ అధికారులతో సమావేశం అయిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ శానిటేషన్ అధికారులతో సీతాఫలమండి మల్టీపర్పస్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో శానిటేషన్ నిర్వహణ, పారిశుద్ధ్య పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సామల హేమ మాట్లాడుతూ, నగర పరిశుభ్రతే ప్రజారోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజూ తప్పనిసరిగా జరగాలని, రోడ్లు శుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా చెత్త నిల్వలు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి.ఈ.ఈ. గంగమణి, ఏ.ఈ.ఈ. వినయ్ కుమార్, ఎస్.ఎఫ్.ఏ తదితరులు పాల్గొన్నారు.

# దోమల బెడదపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం

## తక్షణ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా దోమల బెడద రోజు రోజుకూ విపరీతంగా పెరిగిపోతోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సకాలంలో దోమల మందు పిచికారి చేయకపోవడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆయన విమర్శించారు.

చెరువుల్లో విస్తృతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క దోమల ప్రధాన కారణంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువులకు ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు రాత్రింబవళ్లు దోమల బెడదను భరించలేకపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి వల్ల చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎప్పటికప్పుడు దోమల మందు పిచికారి చేయడంతో పాటు చెరువుల్లో గుర్రపు డెక్క నిలువ లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేవారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అధికారులకు సరైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని విమర్శించారు. ఈ నేపథ్యంలో రెయిన్‌బో విస్తా అసోసియేషన్ సభ్యులు కాముని చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో దోమల బెడద అధికమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు ఆలస్యం చేయకుండా గుర్రపు డెక్క తొలగింపుతో పాటు దోమల నియంత్రణ చర్యలను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు లేదని అధికారులను ఆయన స్పష్టంగా హెచ్చరించారు.

# భారత దేశం సంపూర్ణ హిందూ రాష్ట్రంగా మారాలి : జాతీయ అధ్యక్షురాలు రాజ్యశ్రీ చౌదరి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశం సంపూర్ణ హిందూ రాష్ట్రంగా మారాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ప్రార్థన యాత్ర చేస్తున్నట్లు అఖిల భారత హిందూ మహాసభ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ముని మనవరాలు రాజ్యశ్రీ చౌదరి పేర్కొన్నారు. గురువారం ఆమె రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు గడ్డమీది కళ్యాణ్ గౌడ్, జి మల్లికార్జున లతో కలిసి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గోవధ, గోవుల అక్రమ రవాణా లపై సంపూర్ణ నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలు, మందిరాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలను ప్రార్ధనాయాత్ర పేరిట సందర్శిస్తున్నట్లుగా తెలిపారు. గోమాత భారతీయ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి , సేంద్రియ వ్యవసాయానికి , పునరుత్పాదక శక్తికి మూలాధారంగా పేర్కొన్నారు. వీటి నుంచి వచ్చే మల, మూత్ర పదార్థాలతో సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ యువతకు లక్షల్లో ఉపాధి కల్పించవచ్చునని అన్నారు. దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించి, భక్తుల విరాళాలను గో సంరక్షణ, పరిశ్రమలు, గురుకుల విద్యా వ్యవస్థ, సేంద్రియ వ్యవసాయం, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. దేశం హిందూ రాష్ట్రంగా మారితే ప్రపంచానికి మార్గదర్శక దేశంగా అవతరిస్తుందని చెప్పారు. హిందుత్వాన్ని , గోమాతను అవమానించే వారికి దేశంలో స్థానం ఉండకూడదని , వారి చర్యలకు కఠిన చట్టాలు ఉండాలని సూచించారు. ప్రపంచానికి శాంతి, ఆధ్యాత్మికత అందించే కేంద్రంగా భారత్ నిలవాలన్నదే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శులు అజయ్ కుమార్, నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారి స్వామి, జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి అనురాధ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగాపురం పద్మ తదితరులు పాల్గొన్నారు

# రామ్ లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా ప్రసాద వితరణ

## రెండేళ్ల రామ్ లల్లా ప్రతిష్ఠ వేడుకలు.. కాప్రాలో భక్తి వెల్లువ





ఉప్పల్, జనవరి 22(సూర్య మేజర్ న్యూస్): అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిరంలో రామ్ లల్లా ప్రతిష్ఠకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్ సత్తిరెడ్డి గల్లీలో భక్తి శ్రద్ధలతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. స్థానిక వ్యాపార సంస్థల యాజమాన్యాలు, వ్యాపారులు పరస్పర సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణలు, రామనామ జపంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. రామ్ లల్లా ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఈ తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతతో పాటు ప్రజల్లో భక్తి భావనలు మరింత బలపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా సాగేందుకు స్థానికులు సహకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దుకాణాల యాజమాన్యాలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప్పల్‌లో సీఎం కప్ కాగడా ర్యాలీ



ఉప్పల్, జనవరి 22(సూర్య మేజర్ న్యూస్):చీఫ్ మినిస్టర్ కప్2025 సెకండ్ ఎడిషన్ సందర్భంగా గురువారం ఉప్పల్ మండల కేంద్రంలో కాగడా ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ఉప్పల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శిరీష, మండల విద్యాధికారి రామరావు, తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రాజు, సీఐ భాస్కర్, ట్రాఫిక్ సీఐ నాగరాజ్ పాల్గొన్నారు.ఉప్పల్ మండల స్థాయి సీఎం కప్ క్రీడలు జెడ్పీహెచ్ఎస్ ఉప్పల్ ప్రాంగణంలో జనవరి 28 నుంచి నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. క్యారమ్స్, చెస్, వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఆసక్తిగల క్రీడాకారులు http://satg.telangana.gov.in ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా పాల్గొనే అవకాశం లేదన్నారు. మండల/నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. అదనపు సమాచారం కోసం: పద్మావతి 92900 93852,రాఘవేంద్ర గౌడ్ 99891 29241,శంకర్ నాయక్ 95508 64870.

# రిపబ్లిక్ డే సందర్భంగా డైసన్ ప్రత్యేక డీల్స్

## వినూత్న టెక్నాలజీలపై 18,000 వరకు పొదుపు అవకాశం




హైదరాబాద్,మేజర్ న్యూస్: రిపబ్లిక్ డే సందర్భంగా డైసన్ తన వినూత్న హోమ్, బ్యూటీ టెక్నాలజీలపై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. జనవరి 31 వరకు చెల్లుబాటు అయ్యే ఈ డీల్స్ ద్వారా, పనితీరు, డిజైన్‌కు పేరుగాంచిన డైసన్ అత్యంత ప్రజాదరణ పొందిన ఉత్పత్తులను వినియోగదారులు ప్రత్యేక ధరల్లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. ఈ పరిమిత కాల ఆఫర్లతో వినియోగదారులు 18,000 వరకు పొదుపు చేసుకోవచ్చు.హెయిర్ స్టైలింగ్ టూల్స్ నుంచి శక్తివంతమైన వాక్యూమ్ క్లీనర్లు, ఆధునిక ఆడియో ఉత్పత్తుల వరకుడైసన్ రిపబ్లిక్ డే ఆఫర్లు శుభ్రమైన, ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడే దీర్ఘకాలిక పనితీరులో పెట్టుబడి పెట్టేందుకు ఇదే సరైన సమయం. ఈ ప్రత్యేక డీల్స్‌ను పొందేందుకు వినియోగదారులు https://www.dyson.in/deals వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# గంగపుత్రుల సంక్షేమానికి కృషి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మల్లికార్జున్ నగర్ కు చెందిన గంగ పుత్ర సంఘం సభ్యులు, ఎమ్మెల్యేను తన క్యాంప్ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళారు. గంగ పుత్రుల సంఘం కార్యాలయం వద్ద

ఒక పవర్ బోరు వేయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. పవర్ బోరు వేయిస్తానని, అలాగే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్య లన్ని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వారికి భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఫెయిల్యూర్ అవ్వడమంటే అనుభవం పొందడం - డాక్టర్ మహాజరీన్ ఆర్ బనాజీ






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : జీవితంలో ఫెయిల్యూర్ అవ్వడమంటే అనుభవం పొందడమని అమెరికాలోని హార్వార్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహాజరీన్ ఆర్ బనాజీ అన్నారు. సికింద్రాబాద్ పార్క్ లేన్ లోని బి ఆర్ జే సీ పార్సీ హై స్కూల్ 107వ వార్షికోత్సవ వేడుకలను గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మహాజరీన్ ఆర్ బనాజీ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులు లైబ్రరీకి వెళ్లి ఎవరైనా ఒక మహానుభావుడు ఆటోబయోగ్రఫీ పుస్తకాలను చదివితే అందులో వారి విజయ ప్రస్థానానికి ఓటములు ఫెయిల్యూర్లు ఏ విధంగా తోడ్పడ్డాయో తెలుస్తాయన్నారు. సుమారు 15 లక్షల రూపాయల స్కాలర్షిప్ లను అందజేస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ట్రస్టీలను ప్రధాన ఉపాధ్యాయుని ఇతర ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధనాచారి, సీనియర్ ఉపాధ్యాయులు ఎంబీబీ సత్యనారాయణలు కార్యక్రమ విజయవంతానికి అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో ట్రస్టీలు నాదిర్ చినాయ్, శ్యామ్ చినాయ్ లతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెదడుకు పదునుపెట్టిన సాంకేతికోత్సవం

## గీతంలో ఎపోచ్ 4.0 పేరిట మూడు రోజుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎపోచ్ 4.0 పేరిట ఈనెల 20 నుంచి 22 వరకు నిర్వహించిన సాంకేతికోత్సవాలు విద్యార్థుల మెదడుకు పదును పెట్టాయి. గీతం స్టూడెంట్స్ క్లబ్ సహకారంతో గిట్ హబ్ కమ్యూనిటీ నిర్వహించిన ఈ పోటీలు– ఆచరణాత్మక అభ్యాసం, పరస్పర సహకారం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై పట్టును పెంపొందించే లక్ష్యంతో సాగాయి. టెక్ ట్రివియాతో ఆరంభమైన ఈ కార్యక్రమం, సాఫ్ట్ వేర్ అభివృద్ధి, హార్డ్ వేర్, సైబర్ భద్రత, టెక్ చరిత్ర, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పాల్గొన్న వారి జ్ఞానాన్ని పరీక్షించేలా పోటీలు సాగాయి. దీని తరువాత డాకర్ 101 అనే ఆచరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది విద్యార్థులను కంటైనరైజేషన్ కు పరిచయం చేసింది. ఇందులో కోర్ డాకర్ భావనలు, ఇన్ స్టాలేషన్, ముఖ్యమైన ఆదేశాలు, ఇమేజ్ బిల్డింగ్, కంటైనర్ నిర్వహణ వంటివి ఉన్నాయి. రెండవ రోజు, ఓపెన్–సోర్స్ డెవలప్ మెంట్ పై జరిగిన కార్యక్రమం ద్వారా సహకార అభివృద్ధి పద్ధతులపై దృష్టి సారించారు. ఇక్కడ విద్యార్థులకు గిట్ హబ్ వంటి ప్లాట్ ఫామ్ లపై ఓపెన్–సోర్స్, సహకార వర్క్ ఫ్లోలను పరిచయం చేశారు. కాల పరిమితితో వినూత్న సాధనాలను రూపొందించడానికి, నిర్మించడానికి బృందాలను ప్రోత్సహించే ఉత్పాదకత సాధన కోడింగ్ ఛాలెంజ్ తో రెండో రోజు ముగిసింది. ఇక చివరి రోజున, ఆధునిక వెబ్ అప్లికేషన్ల కోసం పూర్తి ప్రాంప్ట్–టు–ప్రొడక్షన్ వర్క్ ఫ్లోను ప్రదర్శించే కార్యశాల ప్రాంప్ట్–టు–పేజ్, ఆ తరువాత ట్రెజర్ హంట్, సమస్య–పరిష్కారాన్ని నిర్వహించారు. చివరగా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)పై ఒక విజ్ఞానదాయక కార్యక్రమంతో ఎపోచ్ ముగిసింది. ఇందులో వాటి పరిమాణం, వినియోగం, ఓపెన్–సోర్స్ ఏఐ పర్యావరణ వ్యవస్థలోని పోకడలపై దృష్టి సారించారు. ఉత్సాహభరితమైన వాతావరణానికి తోడు, ఈ కార్యక్రమం ఆసాంతం టెక్ ఆధారిత ఆటలు, సవాళ్లతో కూడిన ముఖాముఖి నేర్చుకునేలా స్టాళ్లను గిట్ హబ్ సభ్యులు ఏర్పాటు చేశారు. ఇది ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించడంతో, ఈ మూడు రోజులలో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద, ఎపోచ్ 4.0 విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, విశ్వాసాన్ని పెంపొందించడానికి, అభ్యాసం, పోటీ, సహకారం ద్వారా వాస్తవ–ప్రపంచ సాఫ్ట్ వేర్ అభివృద్ధిపై ఆచరణాత్మక అవగాహనను ఏర్పరచుకోవడానికి ఒక చక్కని వేదికను అందించింది.

# బీసీల హామీలను నెరవేర్చండి ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గద్దెలు కూల్చుడు కాదని, బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై మూడు పార్టీలు మౌనం పాటించడం తగదని హెచ్చరించారు. రిజర్వేషన్ల కేసు కోర్టులో నడుస్తుండగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం బీసీలను మోసగించడమే అవుతుందని చెప్పారు. బీసీలు అధికంగా ఉన్న గ్రేటర్ హైదరాబాదును సైతం జనరల్ స్థానంగా కేటాయించడం బాధాకరమన్నారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రం నిధుల పేరుతో హడావుడిగా సర్పంచి ఎన్నికలు జరిపిన కాంగ్రెస్, మున్సిపల్ ఎన్నికల్లోనైనా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. లేకుంటే బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

# వార్డు కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### కమిషనర్ కు వినతి పత్రం అందించిన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం, హస్తినాపురం బైరమల్ గూడా వార్డ్ కార్యాలయల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని దేవకమ్మ తోట సమీపంలో గల 3000 గజాల ప్రభుత్వ భూమిలో రెండు వార్డు కార్యాలయాలు ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం నిర్మాణం కోసం ఇటీవల జోనల్ కమిషనర్ పర్యటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై జిహెచ్ఎంసి మేయర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన మేయర్ అట్టి నిర్మాణాలకు సుమారు 6 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. హస్తినాపురం డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ లో ప్రధాన సమస్యలన్నిటికీ నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరినట్లు పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ లాల్ కు ఐఏఎస్ గా పదోన్నతి ఇవ్వడం అభినందనీయం

### కలయిక ఫౌండేషన్ చైర్మన్ చేరాల నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణం శ్రీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉత్తమ అధికారిగా సేవలందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ కు ఐఏఎస్ గా పదోన్నతి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం అభినందనీయమని కలయిక ఫౌండేషన్ చైర్మన్ చేరాల నారాయణ, కవి, సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ శాంప్రసాద్ లాల్ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. జాయింట్ సెక్రటరీగా ఉన్న శ్యాం ప్రసాద్ లాల్ కు రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ గా పదోన్నతి కల్పించిందని ఇది మంచి శుభ పరిణామం అన్నారు. సమర్థవంతమైన అధికారిగా శ్యాం ప్రసాద్ లాల్ ప్రజలకు నిస్వార్థంగా ఎనలేని సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారి హోదాను కల్పించడం ఆయనకు మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.

# మైనార్టీ గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం

### ఫిబ్రవరి 28 వరకూ దరఖాస్తుల స్వీకారం : ప్రిన్సిపాల్ మాధవిరెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి లోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల సనత్ నగర్ గర్ల్స్ -1 లో 2026 -27 విద్యా సంవత్స రానికి సంబంధించిన అడ్మిషన్ లాంచింగ్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాధవిరెడ్డి మాట్లా డుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ బాలికలకు నాణ్యమైన ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకా లు, యూనిఫాం అందజే స్తుందని తెలిపారు. తమ పిల్లలకు ప్రవేశం కొరకు దరఖాస్తులను అన్ లైన్ లో ఈ నెల 19 వ తేది నుంచి స్వీకరిస్తున్నామని ఆమె తెలిపారు. తమ దరఖాస్తులను ఫిబ్రవరి 28 తేది వరకు అందజేయవచ్చునని తల్లిదం డ్రులకు ఆమె సూచించారు. 5వ తరగతిలో మైనార్టీ /నాన్ మైనార్టీ తో పాటు, 6,7,8 తరగతులలో బ్యాక్ లాగ్ మైనార్టీ సీట్లు, అలాగే ఎంపీసీ , బైపీసీ సీట్లకోసం దరఖా స్తులు ఆహ్వానిస్తున్నామని పిన్సిపల్ మాధవిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎండీ ఫరూక్ అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైముదా బేగం, మౌలాలి డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ షకీల్, సెక్రటరీ సయ్యద్ మహ్మద్, మహమ్మద్ అజ్హర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్ మేజర్ న్యూస్ :విదేశీ యూనివర్సిటీలతో పోటీగా మనం దేశంలోని పలు యూనివర్సిటీల్లో చదువుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారని గడిచిన అయిదేళ్ళలో ఈ సంఖ్య రెట్టింపు అవుతూ వస్తున్నదని ఓరిక్స్ కనెక్ట్ ఎండి క్రాంతి కుమార్ అన్నారు. గురువారం జేఆర్సీ కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్, యూనివర్సిటీ ప్రతినిధుల మీట్లో ఆయన మాట్లాడారు. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, ఢిల్లీలతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధి చెందిన 50కిపైగా యూనివర్సిటీల ప్రతినిధులు ఈ సమ్మిట్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఆయా యూనివర్సిటీలలో లభిస్తున్న కోర్సులతో పాటు వాటి వల్ల ఉపాధి అవకాశాలు, భవిష్యత్లో చేర్చబోయే కోర్సుల గురించి కన్సల్టెంట్లకు అవగాహన కల్పించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి నరేందర్రెడ్డితో పాటు పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో సెవెన్ సీటర్ ఆటోలపై ప్రత్యేక డ్రైవ్

-పత్రాలు లేని 18 ఆటోలు సీజ్ -నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తప్పవని కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప స్పష్టం చేశారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ శాఖ, ఆర్టీవో అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సెవెన్ సీటర్ ఆటోలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా, సరైన పత్రాలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆటోలపై ఈ తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా రిజిస్ట్రేషన్, పర్మిట్, ఇన్సూరెన్స్ వంటి తప్పనిసరి పత్రాలు లేని 18 సెవెన్ సీటర్ ఆటోలను అధికారులు సీజ్ చేశారు. రోడ్డు భద్రత, ప్రయాణికుల భద్రత దృష్ట్యా అనుమతులు లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. ప్రయాణికులు కూడా చట్టబద్ధమైన వాహనాల్లోనే ప్రయాణించాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు, ఎస్ఐ ఫిలిప్తో పాటు ట్రాఫిక్, రవాణా శాఖకు చెందిన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న కార్యాలయంలో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ప్రాంతాలకు సంబంధించిన పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, మాటలకన్నా చర్యల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు





సాగుతున్నామని పేర్కొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : దైవ భక్తితోనే ముక్తి ప్రసాదితం అవుతుందని, దీంట్లోనే మానసిక ప్రశాంతత పొందుతామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లన్నఎల్లమ్మ తల్లి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మమల్లన్న కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దైవచింతన వల్లనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రొఫెసర్ మోహన్ రావు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో న్యూ సైన్స్ కళాశాలలో ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మోహన్ రావు పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి రాకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉచితాలను నియంత్రించాలని తెలిపారు. గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవడం మంచిదని తెలిపారు. హాస్య చక్రవర్తి శంకర్ నారాయణ మాట్లాడుతూ.. ప్రకాశం పంతులు వంటి నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. ప్రకాశం పంతులుకు భారతరత్న ఇవ్వాలన్నారు . టంగుటూరి వంశీయుడు శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం కూని అవుతున్న తరుణంలో ప్రకాశం పంతులు వంటి నాయకులను ఎన్నుకొని ప్రభంజనం సృష్టించాలని సూచించారు . కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ జై కిషోర్, ఉపాధ్యక్షులు ఆనంద సూర్య, నిరంజన్ దేశాయ్ రాధాకృష్ణ లక్ష్మీనరసింహ రామ్మోహన్ రెడ్డి హనుమంతరావు రాజశేఖర్ విద్యాసాగర్ రెడ్డిగారు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోమారం రాజిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గాజులరామారం నివాసి గోమారం రాజిరెడ్డి దశదిన కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజిరెడ్డి మృదుస్వభావి, స్నేహశీలి, మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీవీ శ్రీను, కూన రాఘవేంద్ర గౌడ్, యాం సాగర్, నవీన్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర తపస్వి కవితా సంపుటి ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22 : కిన్నెర సంస్థ కార్యదర్శి , రచయిత మద్దాళి రఘురామ్ రచించిన అక్షర తపస్వి కవితా సంపుటి ఆవిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ డా.కె.వి.రమణాచారి పాల్గొని కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిన్నెర రఘురాం రచించిన కథలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖుల చరిత్రలను క్లుప్తంగా వివరించారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. తెలంగాణ భాషాసాంస్కృతికశాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, మాట్లాడుతూ.. అక్షరాలను తపస్సుల చేసిన వారి కథలు పుస్తకంలో ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అందరికీ ఉపయోగకరంగా కథ సంపుటి ఉందన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి సభాధ్యక్షులుగా వ్యవహరించిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా. వోలేటి పార్వతీశం, నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పాలకవర్గ సభ్యులు, జి.వల్లీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
ఎ.ఆర్.కె. నియోగి, ప్రముఖ రచయిత, టివి.దర్శకులు పివి చలంకు తొలికృతిని అందజేశారు. ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ సభను సమన్వయం చేశారు.

# సమాజాన్ని, సాహిత్యాన్ని చదవండి

**నవ రచయితలకు గండ్ర లక్ష్మణరావు సూచన.**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమకాలీన సమాజాన్ని, సాహిత్యాన్ని అవగాహన చేసుకుని రచనలు చేయాలని, ఏది రాసినా తమదైన భాష, శైలి ప్రయోగించాలని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు నవరచయిలకు సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన 123వ పరిణతవాణి ప్రసంగం చేశారు. రచయితలకు అధ్యయనం తప్పనిసరి అని, మూల గ్రంథాలనే తప్పక చదవాలని అన్నారు.75ఏండ్ల ప్రాయంలోనూ వ్యవసాయం,సాహిత్య వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ గండ్ర లక్ష్మణరావు పద్య కవిగా, విశ్వనాథ వేయి పడగలు నవలపై ప్రామాణిక పరిశోధన చేసిన విద్వాంసునిగా, విమర్శకునిగా, అవధానిగా సాహితీరంగంలో లబ్ద ప్రతిష్టులయ్యారని తెలిపారు.పరిషత్తు తెలుగు ప్రముఖుల పరిణతవాణి ప్రసంగాలను 12 సంపుటాలుగా ముద్రించి అందుబాటులో ఉంచిందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణరావు కళాశాల అధ్యాపకులుగా బాధ్యతలు నిర్వహిస్తూనే సాహితీవేత్తగా అవిరళ సేవలు అందించారని వివరించారు.ప్రముఖ సాహితీ వేత్త ఆచార్య మసన చెన్నప్ప విశిష్ట అతిథిగా, రింగు రామ్మూర్తి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

# సమస్యలపై జిహెచ్ఎంసి.డిప్యూటీ కమిషనర్‌కు వినతి



దుండిగల్ మేజర్ న్యూస్ : బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు గురువారం జిహెచ్ఎంసి నిజాంపేట్ మునిసిపల్. డిప్యూటీ కమిషనర్ ఎం.డి. సబెర్ అలీని కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వివరించారు. కాలనీ నుంచి మెయిన్ రోడ్డుకు వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో మొక్కలను తొలగించి పార్క్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం కింద కొత్త దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి అమలు చేయాలని, వారంలో రెండు సార్లు పారిశుధ్య పనులు, దోమల మందు పిచికారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఇప్పటికే సాంక్షన్ అయిన అంగన్వాడీ కేంద్రాన్ని త్వరగా ప్రారంభించాలని సొసైటీ చైర్‌పర్సన్ ఎం.డి. ఫర్జానా సలీమ్ కమిషనర్‌ను కోరారు. కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎం. కేజియా రాజు, ట్రెజరర్ షేక్ అజ్మీరి హైదర్, కమిటీ సభ్యులు షాహిన్ శర్మ, గంగమ్మ, మౌనిక, నారాయణమ్మ, లాజరస్, ప్రదీప్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బి. వెంకటేశ్వర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంక్షేమ సమితి మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేశ్ ను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేసిన వెంకటేశ్వర్లు, ప్రస్తుతం సీనియర్ రిపోర్టర్‌గా, జోన్ ఇంచార్జిగా వార్తా రంగంలో విశేష సేవలందిస్తున్నారు. ఈ భేటీలో ప్రజాస్వామ్య విలువలు, చట్టపాలన, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ వంటి కీలక అంశాలపై ఇరువురి మధ్య సానుకూల చర్చ జరిగింది.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా బి. వెంకటేశ్వర్లు ప్రశంసించారు. ప్రజలుపోలీసుల మధ్య సమన్వయం మరింత బలపడితేనే సమాజంలో శాంతి, భద్రతలు స్థిరపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా భద్రతకు సంబంధించి పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తా


సమీక్ష సమావేశంలో..సూపర్ వైజర్లు, బిఎల్ ఓలకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి హెచ్చరిక






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత సూపర్ వైజర్లను, బిఎల్ ఓలను సస్పెండ్ చేస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి హెచ్చరించారు. గురువారం మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్ కార్యాలయంలో, ఓటరు జాబితా అనుసంధాన ప్రక్రియ పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరి స్థానంలో ఉందని వెల్లడించారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. తమ బిఎల్ఓలతో సమావే శమై, వారికి ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. ఓటరు జాబితా సవరణ లో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను, 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియపై సింగిల్ నెంబరు శాతం ఉండడానికి కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హజరు కాని వారి స్థానంలో చురుకుగా పని చేసే వారిని నియమించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయా లని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర్ఓ లు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాల ను ఇచ్చి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ జకీయా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో అక్రమ హాస్టళ్ల అగాధం



- అధికారుల మౌనం వెనుక ఏముంది?
- ప్రజల ప్రాణాలతో వ్యాపారం
- కూకట్‌పల్లిలో అక్రమ హాస్టళ్ల రాజ్యం
- అనుమతుల్లేకుండానే వందల హాస్టళ్లు
- నిద్రలో జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ
- ఫైర్ సేఫ్టీ గల్లంతు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న హాస్టళ్లు
- చట్టాలకే సవాల్ కూకట్‌పల్లిలో అక్రమ హాస్టళ్ల బెడద

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ హాస్టళ్లకు కూకట్‌పల్లి కేంద్రంగా మారిందా? అన్న ప్రశ్న ఇప్పుడు నగరవాసులను కలవరపెడుతోంది. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కేపీహెచ్‌బీ, బాలాజీ నగర్, మూసాపేట్, అల్లాపూర్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్ పల్లి, హైదర్‌నగర్ డివిజన్లలో అనుమతుల్లేని హాస్టళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

వందల సంఖ్యలో నడుస్తున్న ఈ హాస్టళ్లకు జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, పోలీస్ శాఖల నుంచి తీసుకోవాల్సిన తప్పనిసరి అనుమతులే లేవు. అయినా సంబంధిత అధికారులు కళ్లుమూసుకుని కూర్చోవడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

అమ్మాయిలుఅబ్బాయిల హాస్టళ్ల పేరుతో, పేయింగ్ గెస్ట్, కోలివింగ్ అంటూ నిబంధనలన్నింటినీ పక్కనబెట్టి నిర్వాహకులు బహిరంగంగానే అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. భవన భద్రత, అగ్నిప్రమాద నివారణ చర్యలు, పారిశుధ్యం, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణఒక్క నిబంధన కూడా పాటించకుండా హాస్టళ్లు నడుస్తున్నా సంబంధిత శాఖలు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అగ్గిపెట్టెల్లాంటి చిన్న గదుల్లో యువతను కుక్కివేయడం, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే మార్గాలు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ పరికరాలే లేకపోవడం వంటి తీవ్రమైన లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా తనిఖీల జాడే లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం ఉందా అనే సందేహం వ్యక్తమవుతోంది.

శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే కాకుండా, కొంతమంది అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకే వ్యక్తి రెండు, మూడు హాస్టళ్లను నిర్వహిస్తున్నా అవి అధికారుల కంటపడకపోవడం వెనుక మౌన సమ్మతమే కారణమా? అనే అనుమానాలు బలపడుతున్నాయి.

హాస్టళ్లలో సరైన స్థలం లేక యువకులు అర్ధరాత్రి వరకు రోడ్లపై గుంపులుగా తిరగడం, ఇరుకైన వీధుల్లో వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు పార్క్ చేయడం వల్ల కాలనీవాసులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఈ సమస్యలను అనేకసార్లు జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం శూన్యమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే కొన్ని కాలనీల్లో పది కంటే ఎక్కువ అక్రమ హాస్టళ్లు కొనసాగుతుండగా, మరికొన్ని అదే తరహాలో నిర్మాణ దశలో ఉన్నాయి. అయినా అధికారులు ఇప్పటికీ నిద్రపోతుండడం ప్రజల భద్రతపై జరుగుతున్న నేరమేనని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని అనుమతుల్లేని హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకోకపోతే, రేపు ఏదైనా అనూహ్య ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులదే అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.






# విద్యతోనే సమాజం సమగ్రాభివృద్ధి : బి. గంగాధర్‌రెడ్డి

- నిరుపేద విధ్యార్దులకు అండగా సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్
- తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాన సంఘం గౌరవాధ్యక్షులు యస్. రామచంద్రరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసావిత్రి భాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ – తెలంగాణ రాష్ట్ర శరీర అవయవ దానం సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని అవినాష్ డిగ్రీ కళాశాలలో బాల, బాలికలకు భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదినం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. మొదటి విజేత విధ్యార్థికి వేయి రూపాయల నగదు బహుమతి, రెండవ విజేత కు అయిదు వేల రూపాయలు నగదు బహుమతి, మిగతా పాల్గొన్న విధ్యార్దులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నగదు పురస్కారాలను ట్రస్ట్ సభ్యురాలు శ్రీ మతి సి. ఇందిర అందజేశారు. ఈ సందర్భంగా ఇంటర్‌నేషనల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ (301) బి. గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ బాల, బాలికలు సమాజంలోఉన్నతులుగా ఎదగాలని, విద్య ద్వారానే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదానం సంఘం గౌరవ అధ్యక్షులు యస్. రామచంద్రరావు మాట్లాడుతూ శ్రీ మతి గూడూరు సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఆర్ధిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు అక్షరాస్యులు కావాలని ఆయన ఆకాంక్షించారు. సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆ దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి నీతు సచదేవ్, డా. ప్రసూన రెడ్డి, కో ఆర్డినేటర్స్ డి. రాధిక, సౌరబ్‌రౌత్ తదితరులు పాల్గొన్నారు.




సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నెం. 10 వద్ద పార్కింగ్ సౌకర్యం

## స్టేషన్ పునరాభివృద్ధి పనుల దృష్ట్యా ప్లాట్‌ఫామ్ నెం.1 వద్ద పార్కింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేత




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం, స్టేషన్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, మొత్తం కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా దాదాపు రూ.714.73 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. రైల్వే ప్రయాణికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడంతో పాటు, స్టేషన్ ప్రాంగణంలో భద్రత, క్రమశిక్షణను పాటిస్తూ, పనులు యుద్ధప్రాతిపదికన దశలవారీగా, పద్ధతి ప్రకారం కొనసాగుతున్నాయి. ఇటీవల పండుగ రద్దీ ఉన్నప్పటికీ, రైలు సేవలకు గానీ, ప్రయాణికులకు గానీ ఎలాంటి అంతరాయం కలగకుండా పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పునరాభివృద్ధి కార్యకలాపాలలో భాగంగా, స్టేషన్ ప్రాంగణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వాహనాల రాకపోకలను సజావుగా సాగించడానికి చర్యలు ప్రవేశపెట్టబడ్డాయి. ప్లాట్‌ఫారమ్ నంబర్ 1 వద్ద పార్కింగ్ సౌకర్యాన్ని తాత్కాలికంగా నిలిపివేయడమైనది మరియు తక్కువ సమయంలో వాహన రాకపోకలను( పికప్ మరియు డ్రాప్) మాత్రమే అనుమతించ బడుతుంది. ప్లాట్‌ఫారమ్ నంబర్ 10 వైపు, అనధికార పార్కింగ్, వాహనాల అడ్డంకులను నివారించడానికి యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్ అమలు చేయబడింది. ఈ జోన్‌లోకి ప్రవేశించే ప్రయాణీకులకు 15 నిమిషాల వరకు ఉచిత పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించబడింది, ఆ తర్వాత అధీకృత పార్కింగ్ స్థలంలో పార్క్ చేయని వాహనాలపై అదనపు రుసుములు విధించబడతాయి. పునరాభివృద్ధి దశలో నిరంతరాయ ట్రాఫిక్ ప్రవాహాన్ని కొనసాగించడానికి మరియు ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచ డానికి ఈ చర్యలు ఉద్దేశించబడ్డాయి. రైళ్లు ఎక్కడానికి, అలాగే ప్రయాణికుల రాకపోకలకోసం మరియు పార్కింగ్ ప్రయోజనాల కోసం ప్లాట్‌ఫామ్ నెం. 10 వైపున ఉన్న బేస్‌మెంట్‌లో నాలుగు చక్రాల, ద్విచక్ర వాహనాలకు తగినంత పార్కింగ్ సౌకర్యం కల్పించబడింది. ప్రయాణీకులకు సమర్థవంతంగా మార్గనిర్దేశం చేయడంలో భాగంగా ప్రయాణీకుల సౌకర్యం కొరకు స్టేషన్‌లోని ముఖ్యమైన ప్రదేశాలలో స్పష్టమైన దిశానిర్దేశక సంకేతాలు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా సందేశాలు, ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయబడినాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నం.10 బేస్‌మెంట్ లో ఉన్న అనుమతించబడిన పార్కింగ్ స్థలాల కోసం ఆమోదించబడిన పార్కింగ్ చార్జీలు ఇవ్వబడ్డాయి.

పార్కింగ్ ప్రాంతంలోని ప్రముఖ ప్రదేశాలలో కూడా టారిఫ్/రుసుము ప్రదర్శించబడింది ప్రస్తుతం, 50 శాతం పునరాభివృద్ధి పనులు పూర్తయ్యాయి, మిగిలిన పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. మొత్తం ప్రాజెక్టును డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడమైనది. పునరాభివృద్ధి చెందిన స్టేషన్‌లో ప్రయాణీకులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు, సదుపాయాలు ఉంటాయి. ఈ సౌకర్యాలలో ప్లాట్‌ఫామ్ నంబర్ 1 వైపు మల్టీలెవెల్ కార్ పార్కింగ్ సౌకర్యం, ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు బేస్‌మెంట్ పార్కింగ్, పార్కింగ్ సామర్థ్యాన్ని పెంచడం, వాహనాల కదలికను క్రమబద్ధీకరించడం, స్టేషన్‌లో ప్రయాణీకులకు, సందర్శకులకు మెరుగైన సౌకర్యాన్ని ఏర్పాటుచేయడం వంటివి ఉంటాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనుల దృష్ట్యా, స్టేషన్ వద్ద ఎటువంటి ఇబ్బంది లేని ట్రాఫిక్ కదలిక కోసం, అనధికార పార్కింగ్ వలన విధించే ఓవర్-స్టే ఛార్జీలను నివారించడానికి ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు ఏర్పాటుచేసిన బేస్‌మెంట్ పార్కింగ్ సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని రైలు వినియోగదారులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి.

# నూతన విద్యా విధానం శాస్త్రీయంగా ఉండాలి

**-కరికుల నిర్మాణం శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి పథంలో శాస్త్రీయ దృక్పథంతో జరగాలి! - టి పి టి ఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇస్సామియా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నేడు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన జిల్లా కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా రంగంలో ఉపాధ్యాయులు అనేక మానసిక ఒత్తిడిలో ఉన్నారని, వారిని చూసి కొత్తగా ఉపాధ్యాయ వృత్తి లోకి రావాలనుకునే యువతను నిరుత్సాహపరిచే విధంగా విద్యారంగంలోని సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో అనేక సంస్కరణల్ని తీసుకొస్తానని చెబుతున్న ప్రభుత్వం ముందుగా ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్య మరియు పాఠ్య ప్రణాళికలకు లోబడి పనిచేసే వాతావరణం కల్పించాలని; అధికారులు మారినప్పుడల్లా విద్యాశాఖ చేసే అనవసర ప్రయోగాలు పూర్తిగా బోధనభ్యాసన ప్రక్రియలకు అంతరాయంగా మారుతున్నాయని అన్నారు. అట్లే దాదాపు దశాబ్ద కాలం తర్వాత మారబోతున్న కరికులంలో వైద్య, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలకు మరియు రాజ్యాంగ పరిధి లోని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ శాస్త్రీయ దృక్పథాలను పెంచేలా కరికులం తయారుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లోనున్న ఉపాధ్యాయుల అన్ని రకాల ఆర్థిక బిల్లులను వెంటనే మంజూరు చేయాలని; పెండింగ్లోని 4 డీ.ఏ. లను వెంటనే చెల్లించాలని; మూడేళ్లుగా పెండింగ్లోనున్న పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని; అద్దె భవనాల్లో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్ని సొంత భవనాలు నిర్మించి మాత్రమే వాటిలోకి తరలించాలని; ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను; గుమాస్తా పోస్టులను నింపి కార్యాలయ పని ఒత్తిడిని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వీసులో




ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఫిబ్రవరి 9న మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాంబాబు మాట్లాడుతూ టెట్ , సిపిఎస్ రద్దు చేయాలనే ఉద్యమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్ రామానందయ్య, ఏ రమణారావు, ఉపాధ్యక్షులు డా. ఎం.సురేందర్, ఎం. వెంకటేశ్వర రెడ్డి, సీతారామ శాస్త్రి, కార్యదర్శులు అందేకర్ రవి, శ్రీమతి వెంకటరమణ, శ్రీమతి అన్నపూర్ణ దేవి, జగదీష్, తదితరులు పాల్గొన్నారనీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తెలిపారు.

# రోహింగ్యాల అంశంపై గణేష్ సేన ఆధ్వర్యంలో 'ధర్మ రక్షణ సభ'కు తరలి రండి : కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా




సరూర్ నగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గ్రామంలోని గణేష్ చౌక్ వద్ద ఈ నెల 24న శనివారం గణేష్ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ధర్మ రక్షణ సభ' కి సంబంధించి చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా తమ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశనికి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ,అక్రమ రోహింగ్యాల చొరబాటు దారులతో ఇబ్బందులకు స్థానికంగా ఉంటున్న రోహింగ్యాల వల్ల తలెత్తుతున్న సమస్యలు, అక్రమ కార్యకలాపాల్లో వారి ప్రమేయం గురించి మనం అందరం చర్చించాలని,అలాగే పార్టీల వారిగా కాకుండా బాలాపూర్ గ్రామానికి మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలాపూర్ గ్రామస్తులు తమ నిత్యజీవితంలో రోహింగ్యాల కారణంగా కల్తీ ఆహార పదార్థాల తయారీ భద్రతా పరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ అక్రమ వలసదారుల అంశాన్ని పార్లమెంటులో చర్చించాలని అన్ని రాజకీయ పార్టీల ద్వారా సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని పోయి భద్రత విషయంలో రాజీలేని పోరాటం చేయాలని అఖిల పక్ష నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు రుద్రాల శంకర్. మహిళా కార్యకర్తలు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# కెన్యా మహిళకు హైదరాబాద్‌లో కొత్త జీవితం

**ఏఐఎన్ యూ హైటెక్ సిటీలో విజయవంతమైన కిడ్నీ మార్పిడి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధితో ఎండ్‌స్టేజ్ రీనల్ ఫెయిల్యూర్‌కు గురైన కెన్యా కు చెందిన మహిళకు హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హైటెక్ సిటీ వైద్యులు కొత్త జీవితం అందించారు. విజయవంతం గా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారు.

కెన్యాకు చెందిన 55 ఏళ్ల ఫతుమో మొహముద్ డుబో కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. కెన్యాలో వైద్య పరీక్షలు చేసిన తర్వాత అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు తేల్చి చెప్పారు. దీంతో ఆమె తన సోదరి, చిన్న కూతురుతో కలిసి మెరుగైన చికిత్స కోసం భారత్‌కు వచ్చారు. ఏఐఎన్ యు హైటెక్ సిటీలో చేరారు. వైద్యులు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత జీవ దాత ద్వారా కిడ్నీ మార్పిడి చేయాలని నిర్ణయించారు. ఆమె సోదరి కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చారు.వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఆమె సోదరి కిడ్నీ సరిపోలుతుందని తేలింది. దీంతో గత ఏడాది సెప్టెంబర్ లో ఒకే సెషన్‌లో దాత నుంచి కిడ్నీ తీసి స్వీకర్తకు అమర్చామనీ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కె. క్రాంతి కుమార్ తెలిపారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ శస్త్రచికిత్సను హైటెక్ సిటీ ట్రాన్స్‌ప్లాంట్ విభాగానికి చెందిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు, నెఫ్రాలజిస్టులు, అనస్థీషియా,క్రిటికల్ కేర్ నిపుణుల బృందం విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. ఈ కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు దాత ఎంపిక నుంచి శస్త్రానంతర సంరక్షణ వరకు అన్ని దశల్లో సమన్వయంతో పనిచేశాం . ఎండ్‌స్టేజ్ రీనల్ డిసీజ్ ఉన్న రోగులకు జీవ దాత కిడ్నీ మార్పిడి అత్యుత్తమ ఫలితాలను ఇస్తోందని వెల్లడించారు.

# లీకేజీ భయం లేకుండా ముందుకు దూసుకెళ్లే అమ్మాయిల కోసం 'విస్పర్ పీరియడ్ పాంటీ'



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పీరియడ్స్ కారణంగా అమ్మాయిల చదువు, క్రీడలు లేదా రోజువారీ జీవనశైలి ఎక్కడా ఆగిపోకూడదన్న లక్ష్యంతో, ప్రముఖ ఫెమినైన్ హైజీన్ బ్రాండ్ 'విస్పర్' భారత స్టార్ క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్‌తో కలిసి సరికొత్త 'విస్పర్ పీరియడ్ పాంటీ'ని ఆవిష్కరించింది. నేటి వేగవంతమైన జీవనశైలికి తగ్గట్టుగా రూపొందించిన ఈ ఉత్పత్తి, రోజంతా 360 డిగ్రీల రక్షణతో పాటు అత్యంత సౌకర్యాన్ని అందించనుంది. సాధారణంగా పీరియడ్ ప్యాడ్‌ల వాడకంలో లీకేజీ భయం, ప్యాడ్ కదలడం, అసౌకర్యం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమస్యలకు పరిష్కారంగా విస్పర్ పీరియడ్ పాంటీని సాధారణ లోదుస్తుల మాదిరిగా ధరించవచ్చు. ఇది అధిక రక్తస్రావం ఉన్న రోజుల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తూ, మరకలు పడకుండా పూర్తి భద్రతను కల్పిస్తుంది. వ్యాయామం, ప్రయాణాలు, కాలేజీ లేదా ఆటల సమయంలో కూడా ఎటువంటి ఆందోళన లేకుండా అమ్మాయిలు తమ పనులపై పూర్తిగా దృష్టి పెట్టవచ్చు. ఈ సందర్భంగా జెమీమా రోడ్రిగ్స్ మాట్లాడుతూ, "ఆటపై పూర్తిగా దృష్టి పెట్టాలంటే నమ్మకమైన రక్షణ అవసరం. పీరియడ్స్ గురించి ఆలోచించకుండా ముందుకు దూసుకెళ్లేందుకు విస్పర్ పీరియడ్ పాంటీ నాకు పూర్తి విశ్వాసాన్ని ఇస్తుంది. ఇది కేవలం క్రీడాకారిణులకు మాత్రమే కాదు, ప్రతి అమ్మాయి రోజువారీ జీవితానికి సరిపోయే ఉత్పత్తి. అందుకే నేను చెబుతున్నాను ఇక వెనక్కి తిరగడం లేదు, కేవలం ముందుకు ఎగరడమే" అని తెలిపారు. పీ అండ్ జీ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గిరీష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "అమ్మాయిల అవసరాలు మారుతున్న కొద్దీ మా ఆవిష్కరణలు కూడా మారుతున్నాయి. పీరియడ్స్ కారణంగా ఎవరి కలలు ఆగిపోకూడదన్నదే మా ప్రధాన లక్ష్యం. జెమీమా వంటి స్ఫూర్తిదాయక క్రీడాకారిణి మా బ్రాండ్‌తో కలిసి రావడం గర్వకారణం" అన్నారు. ప్రస్తుతం విస్పర్ పీరియడ్ పాంటీ అన్ని ప్రముఖ రిటైల్ దుకాణాలు మరియు ఈ-కామర్స్ వేదికలలో అందుబాటులో ఉంది.

# నేటి రూపకల్పన... రేపటి సుస్థిరత

- జాతీయ నీటి సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఈఎస్సి ఐ ప్రదర్శన -నీటి ఆవశ్యకతపై ప్రసంగించిన ఈఎస్సీఐ డాక్టర్ జి రామేశ్వరరావు







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఛత్రపతి సంభాజీనగర్‌లో ఘనంగా ప్రారంభమైన డబ్ల్యూ డబ్ల్యూ ఎ 58వ వార్షిక మహాసభలు

ఛత్రపతి సంభాజీనగర్ (ఔరంగాబాద్), జనవరి 22:

ప్రస్తుత నీటి సవాళ్లను అధిగమించి, రేపటి తరానికి సుస్థిరమైన నీటి వనరులను అందించడమే లక్ష్యంగా ఇండియన్ వాటర్ వర్క్స్ అసోసియేషన్ 58వ వార్షిక మహాసభలు గురువారం స్థానిక మరాఠ్వాడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. (నేటి రూపకల్పన రేపటి స్థిరత్వం) అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల జాతీయ స్థాయి సదస్సులో దేశవ్యాప్తంగా వందలాది మంది ఇంజినీర్లు, నీటి పారుదల నిపుణులు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారు.

విశేషంగా ఆకట్టుకున్న ఈఎస్సీఐ స్టాల్

ఈ మహాసభలో భాగంగా ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా స్టాల్‌ను మహారాష్ట్ర జీవన్ ప్రాధికరణ చీఫ్ ఇంజినీర్ మరియు ఐవా అధ్యక్షురాలు శ్రీమతి మానిషా పాలండే, ఛత్రపతి సంభాజీనగర్ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీకాంత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఎస్సీఐ ప్రదర్శించిన సాంకేతిక నమూనాలు, శిక్షణా కార్యక్రమాల వివరాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

నైపుణ్య వృద్ధిపై డా. జి. రమేశ్వర్ రావు పిలుపు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ ఎస్సీఐ డైరెక్టర్ డా. జి. రమేశ్వర్ రావు మాట్లాడుతూ, నీటి సంరక్షణలో ఇంజినీర్ల పాత్ర కీలకమని నొక్కి చెప్పారు. ఈఎస్సీఐ యొక్క వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ విభాగం ద్వారా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ఆయన వివరించారు. ముఖ్యంగా:

భూగర్భజల రీచార్జ్ పద్ధతులు మరియు మైక్రో-ఇరిగేషన్ ఆటోమేషన్.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల రూపకల్పన మరియు నిర్మాణం.

డ్యామ్ సేఫ్టీ మరియు హైడ్రాలిక్ గేట్ల నిర్వహణలో అత్యాధునిక సాంకేతికత.

దేశం ఎదుర్కొంటున్న నీటి సవాళ్లను ఎదుర్కోవడానికి నిపుణుల మధ్య ఇటువంటి చర్చలు మరియు సామర్థ్య వృద్ధి ఎంతో అవసరం, అని డా. రావు పేర్కొన్నారు.

ఫోటో ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

సదస్సు ప్రాంగణంలో ఈఎస్సీఐ స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు మరియు వృత్తి నిపుణులు సాధించిన విజయాలను ప్రతిబింబించేలా ఉన్న ఈ ప్రదర్శనను ప్రతినిధులు ప్రశంసించారు.

జనవరి 24 వరకు కొనసాగే ఈ మహాసభల్లో నీటి పునర్వినియోగం, స్థిరమైన నిర్వహణపై మరిన్ని కీలక చర్చలు జరగనున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఐడబ్ల్యూడబ్ల్యూఏ సభ్యులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ఇంజినీరింగ్ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరాల్లో వ్యక్తిగత రుణాలకు ఆరోగ్య అత్యవసరాలే ప్రధాన కారణం - పైసాబజార్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలోని నగర ప్రాంతాల్లో ప్రజలు వ్యక్తిగత రుణాలు తీసుకోవడానికి ప్రధాన కారణం ఆరోగ్య అత్యవసరాలే అని పైసాబజార్ విడుదల చేసిన ది పర్సనల్ లోన్ స్టోరీ నివేదిక స్పష్టం చేసింది. దేశంలో ఆరోగ్య బీమా లభ్యత తక్కువగా ఉండటం, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల సుమారు పదకొండు శాతం మంది అత్యవసర చికిత్సల కోసం అప్పు చేయాల్సి వస్తోందని ఈ అధ్యయనం పేర్కొంది. దీంతో పాటు మారుతున్న జీవనశైలితో వ్యాపార పెట్టుబడుల కోసం కూడా భారతీయులు రుణాల వైపు మొగ్గు చూపుతున్నారని ఈ నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ మాట్లాడుతూ టైర్-1 నగరాల్లో 14 శాతం, టైర్-2 నగరాల్లో 10 శాతం, టైర్-3 నగరాల్లో 8 శాతంగా ఉందన్నారు. ఈ గణాంకాలు దేశంలో ఆరోగ్య బీమా తక్కువగా ఉండటం, వైద్య ఖర్చులు పెరుగుతుండటంతో వైద్య అత్యవసరాల సమయంలో ప్రజలు వ్యక్తిగత రుణాలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఈ నివేదిక 23 నగరాలు, పట్టణాల్లోని 2,889 మంది వ్యక్తిగత రుణగ్రహీతలతో నిర్వహించిన ఇంటర్వ్యూలపై ఆధారపడిందన్నారు. భారతదేశంలో ప్రాంతాలు, నగర స్థాయిలు, వయస్సు వారీగా రుణాలు తీసుకునే కారణాలు, అభిరుచులు, నిర్ణయాలకు దారితీసే అంశాలు, అవగాహనపై కీలక విశ్లేషణను ఈ అధ్యయనం అందిస్తుందని తెలిపారు.

వైద్య అవసరాలతో పాటు రోజువారీ ఖర్చులు, అత్యవసర గృహ మరమ్మత్తులు, వివాహాలు ఇతర వేడుకలు కూడా వ్యక్తిగత రుణాలు తీసుకునే ప్రధాన కారణాలుగా రుణగ్రహీతలు పేర్కొన్నారన్నారు. ఈ నివేదిక ముఖ్యాంశాలు.. రుణాలు కేవలం అవసరాలకే పరిమితం కావడం లేదన్నారు. 48 శాతం మంది అవసరమైన ఖర్చుల కోసం వ్యక్తిగత రుణాలు తీసుకుంటున్నారని, 36 శాతం మంది ఆశయాలు, జీవనశైలి అవసరాల కోసం, 16 శాతం మంది వ్యాపార పెట్టుబడుల కోసం రుణాలు పొందారన్నారు. టైర్-3 నగరాల రుణగ్రహీతలు, టైర్-1 నగరాల రుణగ్రహీతల కంటే 2.4 రెట్లు ఎక్కువగా రోజువారీ అవసరాల కోసం రుణాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందిన వారు వ్యాపార పెట్టుబడుల కోసం రుణాలు తీసుకోవడమే కాకుండా, జీతభత్యాలపై పని చేసే వారు కూడా (9 శాతం) కుటుంబ వ్యాపారాలు, పక్కన చేసే వ్యాపారాలు, తమ అభిరుచి ప్రాజెక్టులకు వ్యక్తిగత రుణాలు వినియోగిస్తున్నారని తెలిపారు. మధ్యతరగతి భారతదేశం ఆశయాల ఆధారిత రుణాలలో అత్యంత క్రియాశీలంగా ఉందన్నారు.

## జిహెచ్ఎంసి అధికారుల మొద్దు నిద్ర పై బిజెపి నేతల ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆన్లైన్లో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసి రెండు నెలలు గడిచిన, సమస్య పరిష్కారంలో అధికారులు తమ మొద్దు నిద్రను విడడం లేదని బిజెపి నేతలు ఆగ్రహించారు.గురువారం హిమాయత్ నగర్ డివిజన్, రాజ్ మహల్ల బస్తీ లోని నరేందర్ భవన్ కు ఎదురుగా ఉన్న రైన్ వాటర్ మ్యాన్ హోల్ కుంగడంతో వాటి మూతలు పగిలి ప్రమాదకర పరిస్థితిని తలపిస్తున్నాయన్నారు. దీనిపై ఆన్లైన్లో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. సంబంధి అధికారులు ఆన్లైన్ కంప్లైంట్ ను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహించారు. అధికారులకు ఫోన్ చేసిన స్పందించడం లేదని వారు అన్నారు. తక్షణమే ప్రజాపయోగకరమైన మాన్ హోల్ మూతలను ఏర్పాటు చేయకుంటే జలమండలి ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు ఆన్లైన్లో చేసిన కంప్లైంటు పత్రాన్ని సైతం మీడియాకు చూపించారు. దీనిపై జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ఆన్లైన్ కంప్లైంట్ లకు స్పందించేలా అధికారులను అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నేతలు మల్లేష్ ,అఖిలేష్ యాదవ్ ,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో కలర్ కోటెడ్ షీట్ల తయారీ సామర్థ్యాన్ని 20 శాతం పెంచనున్న కామధేను లిమిటెడ్


ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రిటైల్ విభాగంలో బ్రాండెడ్ టీఎంటీ బార్ల తయారీ మరియు విక్రయంలో దేశవ్యాప్తంగా అగ్రగామిగా నిలిచిన కామధేను లిమిటెడ్, తెలంగాణలో తన బ్రాండెడ్ కలర్ కోటెడ్ షీట్లు 'కామధేను కలర్ మ్యాక్స్ షీట్' తయారీ సామర్థ్యాన్ని రాబోయే ఒక సంవత్సరంలో 20 శాతం పెంచనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న గృహ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల రంగాల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ వాటా మరియు బ్రాండ్ ఉనికిని మరింత బలోపేతం చేయడమే ఈ నిర్ణయ లక్ష్యంగా కంపెనీ పేర్కొంది.

ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా, తెలంగాణలో కలర్ కోటెడ్ షీట్ల విక్రయాలను ప్రస్తుతం ఉన్న 2,500 మెట్రిక్ టన్నుల నుంచి 3,000 మెట్రిక్ టన్నులకు వచ్చే ఏడాది లోపు పెంచాలని కామధేను లిమిటెడ్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఈ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా కంపెనీ తెలిపింది.

ఈ సందర్భంగా కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ, తెలంగాణలో గృహ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో ప్రీమియం స్టీల్ ఉత్పత్తులపై డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఈ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నామని, రాష్ట్ర ఆర్థిక వృద్ధిని దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక వ్యాపార వ్యూహాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారయ్యే కామధేను కలర్ మ్యాక్స్ షీట్లు రెసిడెన్షియల్, కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ ప్రాజెక్టులకు అనువైన రూఫింగ్ మరియు క్లాడింగ్ పరిష్కారాలను అందిస్తాయి. తక్కువ బరువు, సులభమైన అమరిక, విస్తృత రంగుల ఎంపికతో పాటు తుప్పు నిరోధక, నీరు చొరబడని మరియు ఉష్ణ నిరోధక లక్షణాలు వీటి ప్రత్యేకతగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపొందించిన ఈ ఉత్పత్తులు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌కు అనుగుణంగా ఉండి, భవనాల కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించడంలో సహాయపడతాయని కంపెనీ పేర్కొంది.

## క్యామ్స్‌ను ఆవిష్కరించిన కోవాసెంట్ టెక్నాలజీస్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఏజెంటిక్ ఏఐ విభాగంలో సేవలు అందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన కోవాసెంట్ టెక్నాలజీస్, కోవాసెంట్ ఏజెంట్ మేనేజ్‌మెంట్ సూట్ (క్యామ్స్) ను ఆవిష్కరించింది. సంస్థలు డిజిటల్ విధానాల నుంచి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యవస్థల వైపు వేగంగా మారుతున్న నేపథ్యంలో, ఏఐ ఏజెంట్లను సమర్థవంతంగా పర్యవేక్షించి నిర్వహించేందుకు క్యామ్స్ కీలక పాత్ర పోషిస్తుందని సంస్థ తెలిపింది.

విభిన్న క్లౌడ్ వాతావరణాల్లో పనిచేసే ఏఐ ఏజెంట్లను సమన్వయం చేయడానికి క్యామ్స్‌లో కంట్రోల్ టవర్, ఏజెంట్ బిల్డర్ మరియు స్టూడియో మార్కెట్‌ప్లేస్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కోవాసెంట్ వెల్లడించింది. సిస్టమ్ డ్రిఫ్ట్ వంటి రిస్కులను నియంత్రిస్తూ, ఎంటర్‌ప్రైజ్ స్థాయిలో ఏజెంటిక్ ఏఐని పటిష్టంగా పర్యవేక్షించేందుకు ఈ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుందని పేర్కొంది.

ఈ సందర్భంగా కోవాసెంట్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రెడ్డిరాజా అన్నారెడ్డి మాట్లాడుతూ, ఏజెంట్ ఆప్స్ ద్వారా సంస్థలు తమ వ్యవస్థలు మరియు వినియోగదారుల మధ్య మెరుగైన సమన్వయం, స్పష్టమైన జవాబుదారితనం సాధించగలవని తెలిపారు. దీని వల్ల ఏఐ ఆధారిత ప్రక్రియలు మరింత విశ్వసనీయంగా మారతాయని ఆయన అన్నారు.

కోవాసెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ చక్కిలం మాట్లాడుతూ, నిబంధనలకు లోబడి ఏఐ ఏజెంట్లు పనిచేసేలా చూసేందుకు, అలాగే భద్రతా ప్రమాణాలను పటిష్టం చేసేందుకు క్యామ్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ స్ట్రాటెజీ కంపాస్, ఏజెంట్ ఈవాల్ బెంచ్, ఏజెంట్ కాంటెక్స్ట్ కోర్ వంటి అదనపు ఫీచర్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది.



కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై చూపిస్తున్న నిర్లక్ష్య వైకరిపై రిలే నిరాహార దీక్షకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ మద్దతుగా నిలిచారు. ఆయనతో పాటు ఎస్టీసెల్ రాష్ట్ర సమన్వయకర్త టిపిసిసి రమేష్ నాయక్ మరియు రవి గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి రఘు నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, ఎర్రగడ్డ నాయకులు పాల్గొన్నారు. - అల్లాపూర్, మేజర్‌న్యూస్

## టి.జి.ఎం.ఆర్.ఈ.ఐ.ఎస్. అడ్మిషన్ల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకోసం విడుదల చేసిన పోస్టర్‌ను ఆయన జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో టిజిఎంఆర్‌ఈఐఎస్ కీలక పాత్రను పోషిస్తుందన్నారు. సొసైటీ విద్యార్థులు సాధించిన ముఖ్యమైన ఫలితాలుగా,ఎస్సెస్సీ పరీక్షల్లో 97శాతం, ఇంటర్మీడియేట్‌లో 88శాతం ఫలితాలు సాధించడంతోపాటు 38 మంది విద్యార్థులు ఐఐటి సీట్లు,39 మంది ఎంబిబిఎస్/బిడిఎస్ సీట్లు,11 మంది సి.ఏ./సి.ఎం.ఏ.సీట్లు, 14 బంది లాసెట్ /క్లాట్ సీట్లు,1417 మంది ఈఏఎంసెట్ సీట్లను సాధించినట్లు ఆయన చెప్పారు. పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడంవల్ల ఈ స్థాయి ఫలితాలను సాధించేందుకు తగిన సాధ్యం అయిందని అధికారులు తెలిపారు. టిజిఎంఆర్‌ఈఐఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య,పుస్తకాలు,వసతి,భోజన,ఆరోగ్య సౌకర్యాలు అందించడబడుతున్నాయని, ఇంగ్లీషు,ఉర్దూ మాధ్యమాల్లో విలువధారిత విద్యను బాలురు,బాలికలకు వేర్వేరు క్యాంపస్‌లలో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో 205 పాఠశాలు,జూనియర్ కళాశాలలద్వారా విద్యాసేవలు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ముందుకువచ్చి ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలన, దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జి. జితేందర్‌రెడ్డి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, ఆర్.సి.ఓ. జవ్వాద్, తాజుద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

### ఎఐసిసి జాతీయ కో-ఆర్డినేటర్ పివి రవిశేఖర్‌రెడ్డి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బేగంపేట ఫ్లై ఓవర్‌పై అకస్మాత్తుగా కారు బోల్తా పడింది. దాంతో ట్రాఫిక్ కిలోమీటర్ల మేర నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటుగా వెలుతున్న ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రవిశేఖర్‌రెడ్డి కారును తొలగించడంలో పోలీసు సిబ్బందికి సహకరించారు. కారును నెట్టి రోడ్డు పక్కకు నెట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. తరువాత పోలీస్ సిబ్బంది క్రేన్ సహకారముతో కారును అక్కడ నుంచి తరలించారు. ముఖ్య కారణం ఫ్లై ఓవర్‌ను విస్తరించి వెడల్పు చెయ్యడముతో పక్కన ఉన్న డివైడర్ చిన్నగా వుండటంతో చీకటి వేలల్లో కనిపించక పోవడంతో ఇలా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో కూడా తరచు ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాల, ఇంకా డివైడర్ కనిపించే విధంగా అక్కడ స్పీడ్ బ్రేకర్స్, డివైడర్ ఎత్తుచేసి హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రమాదాలు నివారించవచ్చని రవిశేఖర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా తక్షణమే చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించి వాహనదారులకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలుగకుండా చూడాలని అక్కడ ఉన్న పోలీసు సిబ్బందికి రవిశేఖర్‌రెడ్డి సూచించారు.

## కవయిత్రి చిల్లర భవానిదేవికి 28న సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రసమయి(డా.ఎంకే రాము), సుశీలానారాయణరెడ్డి ట్రస్ట్ (సి.గంగ) సంయుక్తంగా సాహితీ వేడుకను నిర్వహి స్తున్నారు జనవరి 28న. సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం నిర్వహి స్తున్నారు.ప్రముఖ కవయిత్రి చిల్లర భవాని దేవికి సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నారు. హిమాచల్ ప్రదేశ్ పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి, ఎం.నరసింహప్ప (ఐఆర్ఎస్), డా.జర్రు చెన్నయ్య పాల్గొంటున్నారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందిస్తున్నారు. సినారె గానవైభవం-శీర్షికన సినారె రాసిన సినిమా పాటల విభావరిని నిర్వహిస్తున్నారు. గురు డా.కే.రామాచారి ఆధ్వర్యంలో ఈ పాటల కార్యక్రమం ఉంటుంది.రసమయి వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఎంకే రాము ఈమేరకు ఈ వివరాలను తెలిపారు.

## నేడు కార్వాన్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "సామూహిక అక్షరాభ్యాసం" ఉత్సాహం- పోల రాజేశ్వరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: వసంత పంచమి ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 8.30 గంటలకు కార్వాన్ బైపాస్ రోడ్డు గిర్మాపల్లి ఎస్.డి.ఏ.గార్డెన్ ప్రక్కనగల కార్వాన్ శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస"ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సరస్వతీ జ్ఞాన యజ్ఞం పురోహితులచే ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. బాసరలోగల చారిత్రాత్మకమైన శ్రీ సరస్వతిదేవి అమ్మవారివద్ద ప్రత్యేకంగా పూజ చేయించిన కుంకుమ,సరస్వతీ మాత చిత్రపటం అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు అందజేయబడుతుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు మీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించునేందుకు అధిక సంఖ్యలో పాల్గొని,ఉత్సవాన్ని జయప్రదం చేయాలంటూ పాఠశాల కమిటీ సభ్యులు,ప్రధానాచార్యులను సాదారంగా ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వరి కోరారు.

# బాలాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ఆరోగ్య బాధితులకు ఆర్థిక భరోసా ప్రజాసేవే కాంగ్రెస్ లక్ష్యం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22): మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై, బాధితులకు చెక్కులను అందజేశారు.బడంగ్‌పేట్‌కు చెందిన దార్ల బాబయ్య, గౌర కృష్ణ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందగా, వారి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వరుసగా రూ.50,000/- రూ.60,000/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఆ మేరకు చెక్కులను బాధితులకు అందజేశారు.ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తోందినీ,ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతోందని ఆమె తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, టేకుల శశిధర్ రెడ్డి, గౌరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, బద్దం రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల కృతజ్ఞతలు సకాలంలో ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి, నాయకులకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు మరింత మందికి చేరాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ధర్మ రక్షణ సభకు ఉపాధ్యాయ వర్గాల సంపూర్ణ మద్దతు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 22):భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు.ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి శ్రీరాములు హాజరై, వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా కలిసి ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సభకు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ధర్మ పరిరక్షణ, సామాజిక బాధ్యత అంశాలపై చర్చిస్తూ, సభకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ నడికడ యాదగిరి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రేసు నరసింహారెడ్డి, తీగల సురేందర్ రెడ్డి, కుంటి భాస్కర్, సైదులు, మల్లేష్, భువనచందర్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ధర్మ రక్షణ సభకు అన్ని వర్గాల నుంచి వస్తున్న మద్దతుతో బాలాపూర్‌లో నిర్వహించనున్న కార్యక్రమం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వభూమిని అన్యాక్రాంతం కాకుండ అరికట్టాలని తహసీల్దార్‌కు వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 22): నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారు సర్వే నెంబర్ 131లో ఎకరా 26 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున అట్టి ప్రభుత్వభూమిని ఆక్రమణల నుండి పరిరక్షించాలని కోరుతూ గురువారం గ్రామ సర్పంచ్ గోవు అంజమ్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతి ఉపసర్పంచ్, పాలకవర్గసభ్యులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 131లోని ఒక ఎకరా 26 గుంటల ప్రభుత్వ భూమిని పక్కనే ఉన్న డిఎల్ఎఫ్ వెంచర్ వారు ఆక్రమించుకొని అందులో ఓవర్‌హెడ్ ట్యాంకు పంప్ హౌజ్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. తమ గ్రామపంచాయతి శివారు గ్రామమైన సలివేంద్రగూడలో ప్రజల అవసరాలకు వినియోగించడానికి , స్మశానవాటిక నిర్మించడానికి ప్రభుత్వభూమి అందుబాటులో లేదని వాపోయారు. తమ గ్రామపంచాయతి అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన వెంచర్ నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండ చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌కు విన్నపించారు. వినతిపత్రం అందజేసినవారిలో సర్పంచ్ గోవు అంజమ్మ, ఉపసర్పంచ్ జింకల బసవయ్య, వార్డుసభ్యులు జింకల రామచందర్, తోట అవినాష్, ముచ్చర్ల శ్రీరాములు, చందు, సత్యం, గోవు రవి నర్సింహులు తదితరులు ఉన్నారు.

### భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : సీఐ పవన్ కుమార్ రెడ్డి

మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 22)... ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలోని ప్లాట్స్ 83.84.-92.93. నంబర్ గల ప్లాట్లను నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జా చేసేందుకు ప్రవేశించి ప్లాట్లకున్న ఫ్రీ కాస్ట్ వాళ్లను పగలగొట్టి చెట్లను నరికి సెక్యూరిటీ గార్డును బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్టు తెలిసింది పోలీసులు అక్కడికెళ్లి విచారణ చేపట్టగా గూడూరు రాజశేఖర్ గోరకొండ ఆంజనేయులు ప్రొద్దుటూరు పాండు ప్రశాంత్ నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జాకు పాల్పడి సెక్యూరిటీ గార్డును బెదిరించి చెట్లు నరికేసినట్లు తెలిసింది దాంతో క్రైమ్ నెంబర్ 33/2026 కేసు నమోదు చేసి ఏ వన్ గూడూరు రాజశేఖర్ కోరుకొండ ఆంజనేయులు ఏ టు ముద్దాయిలుగా గుర్తించి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు మిగతా ఇద్దరు పరారీలో ఉండడంతో వారి పైన కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీసులు సిఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.